VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

తపాలా పైసలు రిజిస్టర్డు నెం. 193

విశాలాంధ్ర

సంపుటి 8 | విజయవాడ • 17 అక్టోబరు 1959 • శనివారం | సంచిక 188

అశోకా అమ్లా రత్నత్రయము
అశోకా అమ్లా హెయిర్, పౌడర్, క్రీయంతైన
నల్లని కురులకు, చల్లని గుణము కల
సాటిలేనివని ప్రఖ్యాతిగాంచినవి
ASOKA AMLA Vegetable HAIR OIL
విజయ కెమికల్స్ యుధామ్

భద్రతాసమితికి బ్రిటన్‌పై ఫిర్యాదు యెమెన్ ప్రతినిధిచే

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 15

యెమెన్‌మీద బ్రిటన్ తిరిగి దాడిచేయ నారంభించిందని విశ్వసమితిలోని యెమెన్ శాశ్వత ప్రతినిధి భద్రతాసమితి అధ్యక్షుడికి శ్రీఘ్రాతిశీఘ్రంగా ఫిర్యాదు చేశారు.

అక్టోబరు 6వ తేదీన యెమెన్ రాజ్యంలోని అల్‌కైదా అనే పట్టణంపై బ్రిటిషువారు వాయుధ దాడి జరిపారనీ, కొందరు పౌరులు మరణించిన ఆ దాడిలో వారు కుంటి పనిపోయారనీ, చాలా ఆస్తి నష్టమయిందని ఆ ఫిర్యాదులో తెలియజేశారు.

'పరదప్రాంతాల్లో శిస్తుబకాయిల వసూళ్ల నువాయిదావేయాలి'

ప్రభుత్వానికి రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

బలప్రయోగ పద్ధతులు, జప్తులు కూడవని హెచ్చరిక

(విశాలాంధ్ర విశేషం)

హైదరాబాద్, అక్టోబరు 16

1352 ఫసలీనుండి ఇంతవరకూవున్న బాకీ బకాయిలన్నింటిని రైతులనుండి వసూలుచేయాలని ఇందుకు అవసరమైతే పోలీసు బందోబస్తునుకూడా ఉపయోగించాలని ఆంధ్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పేదరైతులపై ఈ ఆగ్రహావేశం తగదనీ, ఇటీవల వరదలవల్ల, వర్షాభావంవల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో కనీసం ఈ సంవత్సరానికైనా బకాయిల వసూళ్ళను వాయిదావేయాలని ఆంధ్రప్రదేశ్ కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు గారు నేడొక ప్రకటనలో కోరారు.

శ్రీ కృష్ణారావుగారు తమ పూర్తి ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నారు:

"1352 ఫసలీ నుండి పేద పరదప్రజలు, 16 కోట్ల మేరకు వసూలు గాకుండా వున్న శిస్తు బకాయిలు, వడ్డీలు అన్నవీ, కరవుకాలపు అప్పులు అని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ బకాయిల వసూళ్ళకుగాను, పేద రైతుల పశువులు, దస్తావేజులను జప్తుచేసి గ్రామ దర్యాప్తులు సమాంతరంగా ప్రభుత్వం పూనుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు. అవసరమైతే పోలీసుల సహాయంతో భూములను వేలం కట్టాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది.

"నాని కరవులవల్ల గానీ, వర్షాభావంవల్ల గానీ పంటలు నాశనమైనట్లు అనేక జిల్లాలనుండి పత్రిక వార్తలు తెలుపుతున్నాయి. కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలోను రాయలసీమ, ఉత్తర ప్రాంతాలలోను వరదలవల్ల పంటలు నష్టపోగా, అనంతపూర్, తిరుపూర్, నెల్లూరు జిల్లాల్లో వర్షాభావంవల్ల దెబ్బతిన్నాయి.

"పంటనష్టానికి మించి ప్రభుత్వం ఈ బకాయిలను వసూలు చేయడం అన్యాయం. పేదప్రజలపై బలప్రయోగానికి పూనుకోవడం సరైన పద్ధతి కాదు. ఏమంటే ఇవి వసూళ్ళ తీసుకుంటూ కొత్త పైకములు, దస్తావేజులకు జప్తుచేస్తే గ్రామ దర్యాప్తులకు సహకారం ప్రభుత్వం పూనుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు. అవసరమైతే పోలీసుల సహాయంతో భూములను వేలం కట్టాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇలా అప్పులు తీర్చడానికి రైతులు అప్పులు చేయవలసి వస్తుంది. ఇలా అప్పులు చేయడం వల్ల రైతులు మరింత దివాళాకోరులవుతారు. ఇలా అప్పులు చేయడం వల్ల రైతులు మరింత దివాళాకోరులవుతారు. ఇలా అప్పులు చేయడం వల్ల రైతులు మరింత దివాళాకోరులవుతారు.

"పంటనష్టానికి మించి ప్రభుత్వం ఈ బకాయిలను వసూలు చేయడం అన్యాయం. ఈ పద్ధతి కాదు. ఏమంటే ఇవి వసూళ్ళ తీసుకుంటూ కొత్త పైకములు, దస్తావేజులకు జప్తుచేస్తే గ్రామ దర్యాప్తులకు సహకారం ప్రభుత్వం పూనుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు. అవసరమైతే పోలీసుల సహాయంతో భూములను వేలం కట్టాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇలా అప్పులు తీర్చడానికి రైతులు అప్పులు చేయవలసి వస్తుంది. ఇలా అప్పులు చేయడం వల్ల రైతులు మరింత దివాళాకోరులవుతారు. ఇలా అప్పులు చేయడం వల్ల రైతులు మరింత దివాళాకోరులవుతారు.

"ఇటువంటి మంచ

వికారి నామ సంవత్సర
ఆశ్వయుజ
బహుళ పాడ్యమి రా. 9-5
ఆశ్వని రా. 12-5

విశాలాంధ్ర

శనివారం 17-10-1959

జాతి ద్వేషం

జాతి ద్వేషమనే విషాన్ని ఆఫ్రికా, అమెరికా తదితర 'ప్రజాస్వామ్య' దేశాలలో ఎంత దారుణంగా విలయ తాండవం చేస్తోందో అప్పుడప్పుడు కొన్ని ఘటనలు వెల్లడవుతూ ఉంటాయి. మానవత్వం గల ప్రతి వ్యక్తినీ ఆ ఘటనలు కదలించివేస్తాయి. వాటిని వింటున్నప్పుడు 'ప్రజాస్వామ్య' దేశాలుగా పేర్కొనబడుతున్న చోట్ల యీ ఘటనలు జరగడంలోగల అంతర్యం ప్రతిఒక్కరికీ స్ఫురించకపోదు.

నైరుతి ఆఫ్రికాలో పర్యటించిన ఒక అమెరికన్ బృందం అచ్చట నీగ్రోలు అనుభవిస్తున్న యమ యాతనలను, బాధితుల స్వంత మాటలలోనే టేప్ రికార్డు చేసింది. దీనిని ఏకాన సమావేశంలో వారు వినిపించారు. ఆఫ్రికాలో నీగ్రోల జీవితం, శ్వేతజాతుల వారి కుక్కల కంటే హీనంగా ఉన్నదని ఒక నీగ్రో వృద్ధుడు ఎంతో బాధతో తెలియజేశాడు. శ్వేత జాతుల బానిసత్వం నుండి తమను విముక్తి చేయవలసిందిగా ఆ నీగ్రో ప్రజలు ఏకాసను అభ్యర్థించారు.

ఈ సంభాషణలు రికార్డు చేస్తుండగా ఆఫ్రికన్ పోలీసులు అడ్డగించారని కూడా వర్ణ వివక్ష బృందం తెలియజేసింది.

నైరుతి ఆఫ్రికా ప్రాంతం, బ్రిటన్, ఫ్రాన్స్, తదితర పాశ్చాత్య రాజ్యాల 'ధర్మ కర్తృత్వం' కిందనున్నది. శ్వేత జాతుల 'ధర్మకర్తృత్వం' కింద ఈ ప్రాంతంలో జాతి ద్వేష విధానం ఎంత దారుణంగా కొనసాగుతున్నదో ఈ ఘటన తెలియజేస్తున్నది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం 'మాలన్లి' చట్టం తదితర చట్టాలద్వారా, నల్లజాతుల వారి సందనీ, ఎలా కేటాయించి అవమానాల పాల్జేస్తున్నదో భారతీయులకు ప్రత్యక్షంగా తెలిసినదే.

పెట్టుబడిదారీ ప్రజాస్వామ్యం అత్యున్నత స్థాయిలో ఉన్నదని ఎంచబడే బ్రిటన్, అమెరికాలలోనూ జాతిద్వేషం విపరీతంగా ఉంది. ఇటీవలనే బ్రిటన్‌లో నల్లజాతి వారికీ, శ్వేతజాతి వారికీ తీవ్రఘర్షణలు జరిగాయి. అమెరికాలో ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాలలో, చట్టం ఆమోదించినా, ఆచరణలో నీగ్రోబాలబాలికలు, శ్వేత జాతి వారితో కలిసి ఒకే పాఠశాలలో విద్యనభ్యసించే అవకాశంలేదు. అతి స్వల్ప నేరానికి సైతం నీగ్రోలకు అమెరికన్ జడ్జీలు ఉరిశిక్షలు విధించిన ఘటనలు అనేకం.

భారత దేశంలో, బొంబాయి, కలకత్తా నగరాలలో, యూరపియన్ క్లబ్బులు మాత్రమే ప్రత్యేకించబడిన క్లబ్బులు కొన్ని పనిచేస్తున్న రోజులు ఇటీవల వెళ్లిపోయాయి.

అస్పృశ్యత ఈ నాటికీ హిందూ సమాజాన్ని పీడిస్తూ పుండుగులాగా వేధించుకుతింటూనే ఉన్నది.

ఇటీవల న్యూయార్క్ ఒక అమెరికన్ పత్రికలో వ్యాసం వ్రాస్తూ జాతిద్వేష సమస్యను ప్రస్తావించారు. ఈ నాటికీ ఆఫ్రికాలో ఇది చాలా తీవ్ర రూపంలో ఉన్నదని, ఇతరత్రా పరిస్థితి కొంత మెరుగౌతున్నదనీ అన్నారు. పలువ పెత్తనంతో జాతిద్వేష విధానం మిళితమై ఉన్నదనీ, సాంఘిక న్యాయం, స్వేచ్ఛ లేనిదే ప్రపంచ శాంతి అసాధ్యమనీ నెహ్రూ తెలియజేశారు.

పుట్టుకతోనే మానవులలో హెచ్చు తగ్గులుంటాయని, ఒకరు మరొకరిపై పెత్తనం చేయటం సహజమనీ భూస్వామ్యయుగ తత్వవేత్తలు ప్రతిపాదించారు. భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసే సందర్భంలో పెట్టుబడిదారీ వ్యవస్థ నాయకులు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సమానత్వం అందరికీ జన్మహక్కుగా ప్రకటించారు.

కాని పెట్టుబడిదారీ వ్యవస్థ సామ్రాజ్యవాదవ్యవస్థగా మారి వలస దేశాల దోపిడీ పూనుకోవటంతో, పెట్టుబడిదారీ 'ప్రజాస్వామ్య' పరిరక్షకులే, అతి దారుణమైన జాతి ద్వేష విధానాన్ని వలస దేశాలలో అమలు జరుపుతున్నారు. ఆఫ్రికాలోనూ, తదితర అర్ధ వలస దేశాలలోనూ ఇదే నేటి పరిస్థితి.

మానవ హక్కుల రక్షణ అనేది ఐక్యరాజ్యసమితి లక్ష్యాలలో ఒకటి. ప్రతి సంవత్సరం నవంబరు 11 న మానవ హక్కుల దినం, ఏకాన అధ్వర్యాన ప్రపంచమంతటా జరుగుతున్నది. కాని ఆచరణలో జాతిద్వేష విధానాన్ని అరికట్టేందుకు ఏకాన, ఎట్టి చర్యలూ తీసుకోవటంలేదు. అమెరికన్ సామ్రాజ్యవాదులు ఏకాసను తమ ప్రచ్ఛన్న యుద్ధాలలో ఒక సాధనగా వాడుకోవటమే ఇందుకు కారణం.

చైనాలో అంతర్యుద్ధమైన టిబెట్టులో అచ్చటి ప్రభుత్వం ప్రజాతంత్ర భూస్వామ్య సంస్కరణలను అమలు జరిపి శతాబ్దాల దాస్యశృంఖలాలను తెంచి బానిసలను విముక్తి చేస్తుంటే మానవ హక్కులకు భంగం కలిగిందని అమెరికా తీర్మానాలు ఆమోదింప జేస్తున్నది. కాని తమ దేశంలోనూ, ఇతర పెట్టుబడిదారీ ప్రభుత్వాల ధర్మకర్తృత్వంకింద ఉన్న దేశాలలోనూ భూస్వామ్య దోపిడీకి చిహ్నంగా అమలు జరుగుతున్న దారుణ జాతిద్వేష విధానాన్ని తొలగించే యత్నాలు చేయటంలేదు.

ఐక్యరాజ్య సమితి తన ఉనికి సార్థక పరుచుకోవాలంటే జాతిద్వేష విధానాన్ని నిర్మూలించేందుకు పూనుకోవాలి. అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రచ్ఛన్న యుద్ధ పథకాలకు సాధనంగా ఉపయోగ పడరాదు.

ఫెర్రో మాంగనీస్ ఫ్యాక్టరీ

నాగపూర్, అక్టోబరు 15

బొంబాయి రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రభుత్వం ఫెర్రో మాంగనీస్ ఫ్యాక్టరీని బొంబాయి పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. కె. వంకేకర్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ పరిశ్రమలోని ప్రధాన అర్క్ ఫర్నేస్ సంవత్సరానికి 20 వేల టన్నుల కార్బన్ ఫెర్రో మాంగనీసును ఉత్పత్తి చేస్తుంది.

లావోస్‌లో ఉత్తర వియత్నాం జోక్యం వద్దిదే

ఐరాస ఉపసంఘం అభిప్రాయం

టోక్యో, అక్టోబరు 15

లావోస్ రాజకీయ ప్రభుత్వం తన దేశంలో ఉత్తర వియత్నాం సేనలు ప్రవేశించాయని ఐక్యరాజ్యసమితికి ఇటీవలే ఫిర్యాదుచేసింది. దానిపై వాస్తవాలను గ్రహించాలని సమితి ఒక వాస్తవ విషయ నిర్ధారణ సంఘాన్ని అక్కడకు పంపింది. ఇప్పుడు అలాంటి ఫిర్యాదులు అవసరం ఏమీలేదని ఆ సంఘం భావిస్తున్నదని జపానులో బహుళ ప్రచారంగల "అసాహిషింబున్" అన్న పత్రిక వ్రాసింది.

ఈ వాస్తవ విషయ నిర్ధారణ సంఘంలో జాపాను తరపున ప్రతినిధులున్నారు. దీనికి జపాను ప్రతినిధి పినిక్షిబునకా అధ్యక్షుడు. దీన ఒక నెల రోజులు లావోస్‌లో పర్యటించి తిరిగి వచ్చారు.

లావోస్‌లోని సాంనువా జిల్లాలో ప్రభుత్వ సేనలు పట్టుకున్న పైలీలలో లావోషియన్లు కానివారు ఎవరూ లేరని ఆ సంఘం తెలుసుకున్నదని కూడ యీ పత్రిక వ్రాసింది.

రాచరిక ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన సేనలు ఉపయోగించినటువంటి ఆయుధాలే - చిన్నరకం జపాన్లైట్ రైఫిళ్లూ తయారైనవాటితో కూడా— ప్రభుత్వ సేనలుకూడ ఉపయోగించి యుండవచ్చునని యీ సంఘం అభిప్రాయపడింది.

సాంనువాజిల్లాలో గెరిల్లాపోరాటం సాగుతున్నట్టు యీ సంఘం తెలుసుకున్నదని యీ పత్రిక తెలిపింది.

ఇక ఐక్యరాజ్య సమితికి సమర్పించే నివేదిక తయారు చేయడం కోసం న్యూయార్క్‌లో యీ వాస్తవ విషయ నిర్ధారణ సంఘం త్వరలోనే సమావేశమవుతుందని దీని అధ్యక్షుడు పినిక్షిబునకా పత్రికలకు తెలియజేశాడు.

భారత, పాక్ ప్రతినిధుల సంప్రదింపులు

కరాచి, అక్టోబరు 15

భారత, పాకిస్తాన్ దేశాలకు చెందిన ఆర్థిక శాఖాధికారులు యీ రెండు దేశాలకు సంబంధించిన ప్రధాన ఆర్థిక విషయాలన్నింటిపైనా చేయవలసిన చర్చలు ప్రారంభించారు.

ఈ సంభాషణలు సౌహార్దాన్ని వాతావరణంలో సాగాయని ఒక పాకిస్తాన్ అధికార ప్రతినిధి తెలిపారు.

గత 12 సంవత్సరాల నుండీ చేయవలసిన ప్రధాన ఆర్థిక సమస్యలన్నింటినీ చర్చించాలని యీ రెండు దేశాల ఆర్థికమంత్రులు గత ఆగస్టు నెలలో ఢిల్లీలో సమావేశమై నిర్ణయించుకున్నదాని ఫలితంగానే యీ సమావేశం యీ సంప్రదింపులు సాగుతున్నాయి.

భారతదేశాన్ని విభజించడంవల్ల పాకిస్తాన్ వంతుకు వచ్చిన రుణం, అవిభాజ్య భారత దేశపు రిజర్వ్ బ్యాంకు ఆస్తుల్లోనూ, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, తదితర వాటిల్లో ఇంకా మిగిలిపోయిన ఆస్తుల్లోను పాకిస్తానికు రావలసిన భాగం, పూర్వపు బెంగాలు పంజాబు రాష్ట్రాల నిల్వలలో పాకిస్తానికు దక్కే భాగం యీ సమస్యలలో చేరి వున్నాయి.

ఎక్కువ నష్టం, చర్చించే సమస్యల పరిధిని నిర్ణయించడానికి మాత్రమే యీ సమావేశాన్ని వినియోగించారు.

భారతదేశానికి పాకిస్తాన్ ఇవ్వవలసి వుట్టు చెప్పుకున్న సుమారు 90 కోట్ల రుణం వగైరా వివాదగ్రస్తమైన విషయాలను ఢాకా సంప్రదింపులలో ఆలకించనున్నట్టూ.

భారత ప్రతినిధిగానికి ఆర్థిక శాఖలో ప్రత్యేక కార్యదర్శి శ్రీ రంగాచారి నాయకత్వంగా వున్నారు. భారత హైకమిషన్‌లో సలహాదారుడైన శ్రీ మెహతా కూడా పరిశీలకుడుగా హాజరయ్యారు.

పాకిస్తాన్ ప్రతినిధిగానికి ఆర్థిక శాఖ కార్యదర్శి సాహెబ్ ఎ. మలీక్ నాయకత్వం వహించారు.

నేటి సమావేశంలో భారతదేశానికి పాకిస్తాన్ ఇవ్వవలసిన దేశ విభజన రుణం ఎంత అన్న దానిని గురించి ఒక అంగీకారానికి రావాలని చర్చించారు.

భారతదేశానికి 800 కోట్లు రావలసి వుందని చెబుతూంటే, అది 180 కోట్లే నని పాకిస్తాన్ అంటోంది.

గృహ నిర్మాణశాఖా మంత్రుల సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 15

అఖిల భారత గృహ నిర్మాణ శాఖా మంత్రుల సమావేశం నవంబరు 5 నుండి 7 వ తేదీ వరకు యిక్కడ జాలిలీ హాలులో జరగనున్నది. కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ సహాయశాఖా మంత్రి శ్రీ ఎస్. నీ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ప్ర. సో. పార్టీ వార్షిక నివేదిక

బొంబాయి, అక్టోబరు 15

భారతదేశంలో నియంతృత్వ కమ్యూనిజానికీ, ప్రజాతంత్ర సోషలిజానికీ మధ్య జరిగే పోరాటమే అంతిమ పోరాటం కాగలదని ప్రజా సోషలిస్టు పార్టీ నేడు పార్టీ జాతీయ కార్యకర్తలకి సమర్పించిన 1958-59 వార్షిక నివేదికలో పేర్కొంది.

ఈ నివేదికను పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోరే తయారు చేశారు. దీనిని కార్యవర్గం ఆమోదించింది.

హిందూమహాసముద్రం మీదుగా తూర్పుదిశగా ఒకానొక క్షిపణి ప్రయోగం ఏర్పాటు చేస్తోందని, ఒక్క భారతదేశమే గాకుండా, యూరప్తు ఆసియాఖండమే ఈ ప్రయోగానికి గురిఅయే ప్రమాదముందని ఆ నివేదికలో భయాందోళనను వ్యక్తంచేశారు.

ఈ నివేదికను పార్టీ జాతీయ మహాసభకు సమర్పిస్తామని పార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. "సుస్థిరమైన కమ్యూనిస్టుపార్టీ రూపంలో వైజాతీయ కమ్యూనిజం భారతదేశంలోనూ, ఆసియాలోని యితర దేశాలలోను కుంచుకూడదనే పాత్ర ఉపకిస్తోందని" నివేదికలో ఆరోపించారు.

జయప్రకాశ్ నారాయణ్, సంయుక్త మహారాష్ట్ర సమితులలోని కమ్యూనిస్టులలోనూ, భవిష్యత్తులో పార్టీకి వుండాల్సిన సంఘటనాన్ని సూచిస్తూ కూడా ఈ నివేదికలో ప్రస్తావనవుంది.

ఇండోనీషియా కమ్యూనిస్టుపత్రికపై నిషేధం

జకార్తా, అక్టోబరు 15

ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ దినపత్రిక "హరియన్ రాక్యత్" (ప్రజా పత్రిక)ను నిషేధిస్తూ జకార్తా మిలిటరీ అధికారులు నేడు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిషేధం తిరిగి మరో విధంగా తెలియజేసేదాకా అమలులో వుంటుంది.

ఇండోనీషియా అధ్యక్షుడు సోకర్నో ఇటీవలే ఒక విశదాన్వయమైన ఉత్తర్వు జారీచేశారు. దాని ప్రకారం రాష్ట్రాల్లోను, స్థానిక శాసనశభ్యులను ఎన్నికల ద్వారా అధికారానికి తన్నుకు అధికారులను తొలగించడానికీ, అలాగే అధికారులను నియమించడానికీ జకార్తాలోని కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇవ్వబడింది. ఈ విషయమై ఈ కమ్యూనిస్టు దిన పత్రికలో ఒక వ్యాసం ప్రచురించడం కారణం పురస్కరించుకొని యీ నిషేధం విధించారు.

ఈ శాసనసభ్యులలో చాలా వాటిల్లో కమ్యూనిస్టులకే మెజారిటీ వుంది. అందులోను ప్రత్యేకంగా చాలా ఎక్కువ జనాభావున్న జావాద్వీపంలో అగ్రశ్రేణి పెద్దపెద్ద ప్రాంతాల్లో ఎన్నికలు జరిగే సంస్థలలో కమ్యూనిస్టులు అత్యధిక మెజారిటీని సంపాదించారు.

కొంత కాలం క్రింద యీ పత్రిక సంపాదకునికి రాసిన "తనమైన హెచ్చరికను" అమలు జరపక పోవడం వలనే యీ నిషేధం విధించామని జకార్తా నగర మిలిటరీ అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

బహుళ పార్టీల అత్యవసర నిధికి కెనడా ప్రభుత్వం 90 లక్షల పౌండ్ల పాలపొడిని విరాళంగా ఇచ్చింది.

కాంగ్రెసుతో ప్ర.సో. పార్టీ విలీనం

ప్ర.సో.పార్టీ నాయకుని ఖండన

బొంబాయి, అక్టోబరు 15

కాంగ్రెసు పార్టీలో ప్రజాసోషలిస్టుపార్టీ కలసిపోతున్నదని కొన్ని పత్రికల్లో పత్రిక వార్తలు వస్తున్నవని కార్యదర్శి శ్రీ ప్రేమభాయిక్ నేడు ప్రకటనలో తెలియజేశారు.

కాంగ్రెస్‌తో ప్ర.సో. పార్టీ విలీనమవుతున్నదనే వార్తలను కొంత మంది కనిపెట్టుకొని ప్రచారం చేస్తున్నారని, అటువంటిదేమీ లేదని తన ఖచ్చితంగా చెపుతున్నానని ఆయన అన్నారు.

కేరళలో కేవలం ఎన్నికల పరమైన పొత్తు కుదిరి ప్ర. సో. పార్టీ కాంగ్రెస్‌తో కేరళలో కలిసిందని ఆయన చెప్పారు. ఇలా జరగడానికి కారణం కేరళలోని ప్రత్యేక పరిస్థితులే నని సమర్థించారు. అంతేగాని కాంగ్రెసులో ప్ర. సో. పార్టీ విలీనం కావడమన్న సమస్యే లేదని చెప్పారు.

బొంబాయి భవితవ్యంపై ఇందిరాగాంధి ప్రకటన

సంగమనేర్ (అహ్మద్‌నగర్) అక్టోబరు 15

అసంఖ్యాక ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా బొంబాయి రాష్ట్ర భవిష్యత్తుకన్నా నిర్ణయం తీసుకోబడుతుందని, ఈ నిర్ణయం చాలా త్వరలోనే జరుగనున్నదని కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఆమె అంటూ యిలా అన్నారు: ప్రజల న్యాయమైన కోర్కెల్ని తీర్చడంలో కాంగ్రెసుకు ఎప్పుడూ సమ్మతం వుంది. అందుచేతనే బొంబాయి సమస్యపై ఎటువంటి సంప్రదింపులకైనా మేము సదా సిద్ధత తెలియజేస్తాం. రాష్ట్రంలో పరిస్థితి ఉద్రిక్తతగా వుండడంవల్లనే ఈ సమస్యపై సందిగ్ధంగా ఎట్టి నిర్ణయం తీసుకోలేదు.

శ్రీమతి ఇందిరా మహారాష్ట్రలో అందరు రోజులుగా పర్యటిస్తున్నారు.

పురావస్తు కళా ఖండాల సంరక్షణ చట్టం

న్యూఢిల్లీ, అక్టోబరు 15

సంరక్షించబడుతూన్న పురాతన శిల్పాలను నాశనం చేసినా, తొలగించినా, వాటి రూపాలను పాడు చేసినా, దుర్వినియోగం చేసినా, చట్టప్రకారం అతి పెద్ద నేరమే అవుతుంది. ఈ నిబంధన 1958 పురాతన శిల్పాలు, పురావస్తువులు చట్టంలో చేర్చబడింది. అది నేటినుండి అమల్లోకి వస్తుంది.

ఈ కొత్త చట్టాన్ని అమల్లోకి తెచ్చే రూల్సు గెజెట్‌లో ప్రకటించబడ్డాయి.

1904 సంవత్సరపు చట్టంకన్నా ఈ కొత్తచట్టంలవల పురాతన సాంస్కృతిక కళా ఖండాలను సంరక్షించే అధికారాలు కల్గాయి.

పురాతన సాంస్కృతిక కళా ఖండాలు ఈ నిబంధన తెల్పిన ప్రకారాల్లో ఉన్నాయి.

ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నగరమైన హైదరాబాద్‌లో చార్‌మినార్, లీపాక్షి రాష్ట్రంలో హుక్రువారిలో గల మాళ్య భైరవం, నలంజాలో గల బౌద్ధ స్తూపాలు.

బొంబాయి రాష్ట్రంలో గల అజంతాగుహలు, ఎలిఫంటా, కార్లగుహలు; ఢిల్లీలోని, ఢిల్లీలో తుగుబ్ పురాతన కట్టడాలు; మధ్యప్రదేశ్‌లో గల భూజరీహోలో రాళ్ల తోరణాలు; బాగ్‌లో గల బౌద్ధగుహలు, సాంచిలో బౌద్ధ స్థూపాలు, ఉడ్రాను రాష్ట్రంలో శృంగగిరి, రాజగిరిలోండులపై గల స్తూపాలు; బీజాపూర్‌లో గోల్గుంబాజ్; శ్రీ రంగపట్నంలో దారియా దౌలత్‌బాగ్, కేశవస్వామి ఆలయం; ఆగ్రాలో ఆగ్రా కోట, అప్పుడు సమాధి, లక్నోలో రెసిడెన్సీ బిల్డింగు.

పంచాయతీ సమితి ఎన్నికల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ వి.రామకృష్ణారావు ప్రకటించారు:

దొడ్డబళ్లాపురం, దేవనహళ్లి, భీమదేవరపల్లి బ్లాకులలో ఎన్నికలు అక్టోబరు 24, 27, 28 తేదీలలో జరుగుతాయి.

హోసకోటలూ దేవనహళ్లి, గోపాలపురం బ్లాకులలో అక్టోబరు 24, 27 తేదీలలో జరుగుతాయి. అరికేరు, మొగరహళ్లి బ్లాకులలో ఈ నెల 24, 26 తేదీలలోనూ; కామసముద్రం, చిట్టబూరి బ్లాకులలో ఈ నెల 17, 28 తేదీలలోనూ; గణపురం, పెంటపాడు, కాడేపల్లినూడెం బ్లాకులలో 24, 26, 27 తేదీలలోనూ; కొప్పూరు, నిడదవోలు బ్లాకులలో ఈ నెల 23, 26 తేదీలలోను ఎన్నికలు జరుగుతాయి.

"ఆహార కొరత తీరాలంటే పాలు ఎక్కువగా తాగాలి"

ఆహార మంత్రి పాటిల్ చిట్కా

మద్రాసు, అక్టోబరు 15

ఆహారధాన్యాల సప్లయిలమీద పడే భారాన్ని, పత్తిడిని తగ్గించడానికి ప్రజలు నేడు అనుసరిస్తున్న ఆహారపుటలవాట్లను మార్చుకొని, పాలు వగైరా పుష్టికర పదార్థాలను హెచ్చుగా భుజించాలని కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ చెప్పారు.

అవిధంగా ప్రస్తుత ఆహార సమస్యను పరిష్కరించడమేగాక, ప్రజల ఆహారం సుసంపన్నమవుతుందని కూడ అన్నారు. మాధవరం పాలకేంద్రాన్ని ప్రారంభిస్తూ శ్రీ పాటిల్ ప్రసంగించారు. కొన్నాళ్ళ క్రిత్రం యీ కేంద్రాన్ని మద్రాసుకు కేవ మైళ్ళ దూరానికి తరలిస్తారు.

ప్రజలకు పరిశుభ్రమైన, మంచి పాలు అందించే నిమిత్తం భారత దేశంలోని ముఖ్యనగరాల్లో ఈ పాల పరిపాలనా కేంద్రాల నిర్మాణంకోసం విదేశీదూరతాన్ని తగినంతగా ఇచ్చిన న్యూజీలాండు ప్రభుత్వాన్ని మంత్రి అభినందించారు. న్యూజీలాండు నుంచి యీ సహాయం అధ్యయనయ్యే తరుణ యీ విషయమై ప్రభుత్వం తగు పెట్టిన పథకాన్నీ నిలిపివేయడం జరిగిందన్నారు.

బొంబాయిలో ఆదిలో ప్లేగు వ్యాధి నుండి కాపాడాలని ఉద్దేశించిన ప్రాంతం ఒక పాలకేంద్రానికి అనుపట్టుగు, ఎలా అభివృద్ధిగాంచిందో ప్రస్తావించి అలాంటి కేంద్రాలనే మద్రాసు, కలకత్తా, ఢిల్లీలకంటి నగరాల్లో నిర్మించాలని ఆలోచన కలిగిందన్నారు.

ఢిల్లీ, బొంబాయికంటె మద్రాసు నగరమే పాలసరఫరా అభివృద్ధికి ఎక్కువ అనువుగా వుందన్నారు. అన్నివిధాల మాధవరం కేంద్రం వృద్ధి అవుతుందని చెప్పారు.

ఈ కేంద్రం క్రింద 700 ఎకరాలుంది; ఎనిమిది యూనిట్లు క్రింద పని చేస్తుంది; మొదటగా 500 ఆవులు, గేదెలు ఇందులో చేరుతున్నాయి. దీని నిర్మాణానికి రు. 125,000,000/- పడుతుంది.

1961 నాటికి 4000 పాల పశువులు ఇందులో చేర్చబడుతాయి. సుమారు 16,000 పశువుల యజమానులు యీ కేంద్రానికి చుట్టుపట్లవున్న గ్రామాలలో నివాసముండడానికి ప్రోత్సాహమిస్తారు. అప్పుడు వారిద్వారా యీ కేంద్రం పాలను కొని, సరఫరా చేసుకుంటుంది.

గ్రంథాల దిగుమతి విధాన ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 15

1959-60 సంవత్సరకాలానికి గ్రంథాల దిగుమతి విధానం గురించి తదితరంగా ప్రకటించబడింది.

రాజకీయంనుండి దిగుమతిదారుల్లో ఉన్నవారికి 'జనరల్'గా కూడా కొన్ని వస్తువుల కోటా ఇవ్వబడింది. ప్రస్తుత సంవత్సరం అర్ధభాగానికి వీరు తిరిగి లైసెన్సు ఇచ్చే అధికారులు పరిశీలించి ఉన్నట్టి అనుమతి లేకుండా 59 వ సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబరు కాలానికి గ్రంథాల దిగుమతుల లైసెన్సులు మరో ఉత్తరం జత పరచి పంపడమూ, కోటా సర్టిఫికెట్టూ, కట్టవలసిన డబ్బు చలాన లైసెన్సు ఇచ్చే అధికారులకు పంపితే చాలు.

ఈ సంవత్సరం జరుగుతున్న అర్ధభాగాని కివ్వబడిన లైసెన్సు కోటాలు ఈ నిబంధనలకు లోబడి యివ్వబడ్డాయి. కాటి నిబంధనలు నూటికి సుమారైన వస్తువులు మించకుండా సడలిపు దిగుమతి చేసుకోవడానికి ఉపయోగించాలి. కనీసం 60 వస్తువు నిబంధనలూ, పిల్లల పుస్తకాలను దిగుమతి చేసుకోవడానికి అనుమతి ఇవ్వబడ్డాయి. కాని వీటిలో ప్రధానమైన సాహిత్యాన్ని దిగుమతికి అనుమతివ్వబడదు.

హిందీ 'భూషణ్' పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, అక్టోబరు 14

హైదరాబాద్ హిందీప్రచార సభవారు ఆగస్టు 1959 లో నిర్వహించిన హిందీ 'భూషణ్' పరీక్షా ఫలితాలను దిగువ ఇస్తున్నాము.

ప్రత్యేక ప్రతంగ పొందినవారు.

రూపసేన్ వెంకటరావు చౌదరి, ఉదిర్, మార్కులు 281.

వడిపల్లి సత్యనారాయణరాజు రాజరాజు, పర్సాపురం, మార్కులు 229.

బాంబేలాల్ మడీలాల్, బోరంగాబాద్, మార్కులు 218

రెండవ తరగతి

2 8 18 19 32 (33) (40) 43 44 46 54 78 79 81 93 94 113 129 130 156 157 173 186 189 192 194 198 199

204 207 208 209 211 212 231 235 229 234 235 236 244 245 275 282 292 295 299 300.

306 313 335 338 339 (346) 349 360 370 372 373 374 375 380.

407 408 409 431 433 438 442 444 452 456 461 583 489.

526 529 568 564 569 570 (572) 575 577.

(637) 639 650.

మూడవతరగతి

(1) 4 6 9 10 11 13 (17) 21 22 (23) 26 25 30 34 (41) (42) 45 47 (48) 50 56 58 59 61 62 64 67 70 73 73 77 82(83)84 85 87 88 90 92

109 112 113 114 115 117 119 124 126 127 128 131 136 (49) (152) 154 (155) 162 173 171 172 174 175 176 177 178 179 181 182 183 187 (189) 190 191 195

205 214 216 219 220 (222) 226 231 232 237 238 239 241 243 248 250 251 252 253 254 255 257 258 260 (262) 264 (267) (268) (269) (272) 276 277 278 280 (285) 286 288 289 (290) 291 293 294 295 298.

301 304 (305) 309 311 319 324 325 (332) (333) (334) 340 341 342 343 344 345 (348) (350) (352) (356) (357) (358) 359 361 362 363 364 (366) 369 371 378 382 385 387 392 395 393 (399) 400.

401 402 (403) (405) (406) 412 414 415 416 417 420 421 423 425 426 430 432 435 437 441 445 449 455 458 460 461 463 464 465 470 (475) 476 480 (486) 495 496

510 511 513 514 515 517 520 (522) 524 527 528 (532) 533 547 549 549 (551) 557 (560) 562 566 571 (590) 591 596 597 599 600.

603 607 633 636 (638) 641 643 644 646 647 648 642.

మాధుర పరీక్షలో ఉత్తీర్ణులు

651 653 654 655 656 658 659 660 661 665 666 667 668 669 670 671 672 676 677.

బ్రాకెట్లలో వెంబడి గలవారు, మాధుర పరీక్షకు మాత్రమే హాజరు కావాలి.

ఆంధ్ర, తెలంగాణాల్లోని మున్సిపాలిటీలకు నిధులు

కేటాయించడంలో హెచ్చు తగ్గులను తొలగించాలని రాష్ట్రప్రభుత్వ ఆలోచన

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, అక్టోబరు 15

ముంపునీటి నివారణ, నీటిసప్లయి పథకాలు నిర్వహణకుగాను ఆంధ్ర - తెలంగాణాలలోని మునిసిపాలిటీలకు డబ్బు కేటాయింపులలోవున్న హెచ్చు తగ్గులను తొలగించాన్న మంచివని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని రాష్ట్ర స్థానిక పరిపాలన మంత్రి శ్రీ కొక్కడ తెలియజేశారు.

పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన యింకా యిలా అన్నారు:

ఆంధ్రలోని మునిసిపాలిటీలకు అస్థిరూపంలో మొదటి నూనపాళ్ళు డబ్బు అందుకుంటుంది. కాని తెలంగాణాలోని మునిసిపాలిటీలకు ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటుక్రింద 75 శాతం నిధులు మాత్రమే అందుతున్నాయి. పోతే అస్థి రూపంలో మొదటి 25 శాతమే అందుతుంది.

ప్రస్తుతం తలపెట్టిన పంచాయతీ, మునిసిపాలిటీల సమన్వయీకరణ బిల్లులతో, శాశ్వతపద్ధతిలో పరిష్కారమవగల పథకం ఏర్పాటు చేయాలని కూడ తలపెట్టారు.

ఈ సంవత్సరమే వీటి ఉత్పత్తి పెద్దగా సాగించడం ఆరంభ మవుతుంది.

పంచాయతీ సమితుల ఎన్నికల తేదీలు

నెల్లూరుజిల్లాలో

నెల్లూరు, అక్టోబరు 15

నెల్లూరుజిల్లాలో పెండింగ్‌లోవున్న వివిధ పంచాయతీ సమితులకు సభ్యుల అధ్యక్షుల ఎన్నికల తేదీ వివరాలు:

కావలి, కొండాపి, ఉదయగిరి, వెంకటాచలం, ఇందుకూరుపేట, గూడూరు, పొదలకూరు సమితులలో సభ్యుల ఎన్నిక ఈ నెల 21 వ తేదీన అధ్యక్షుల ఎన్నిక 27 వ తేదీన జరుగుతుంది.

దర్శి, కొలిగుండ్ల, చేజెర్ల, తోకపల్లి నూడూరు, నాయుడుపేట, వెంకటగిరి సమితులలో సభ్యుల ఎన్నిక 28 వ తేదీన అధ్యక్షుల ఎన్నిక 29 వ తేదీన జరుగుతుంది. (వి. వి)

కర్నూలు జిల్లాలో

కర్నూలు, అక్టోబరు 14

కర్నూలుజిల్లాలో పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు నిర్మాణానికి చురుగ్గా కృషి సాగుతోంది. సమితులు నవంబరు 1 వ జిల్లా పరిషత్‌లు డిసెంబర్ 1 నాటికి ఏర్పడనున్నాయి.

కర్నూలుజిల్లాలో 16 పంచాయతీ సమితులు యిప్పటికే ఏర్పడనున్నాయి. నవంబరు ఆఖరుకు మరో రెండు సమితులు ఏర్పడతాయి. సమితి సభ్యులైన పంచాయతీ అధ్యక్షుల ఎన్నిక ఇప్పటికి 16 సమితులప్రాంతాలలో పూర్తయింది. సమితికి ఎన్నిక కాబోతున్న ఆరుగురు సభ్యుల ఎన్నికకే కాక, అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికకే కూడా నిర్ణయించబడింది.

పంచాయతీ సమితులఅధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక పంచికొట్టూర్, కోడుమూర్, యెమ్మిగనూర్, నందికొట్కూరు, పుల్లారెడ్డి పేటనూర్, సిద్దలూరు, యెర్రగొండపాలెం సమితులలో అక్టోబరు 27 వ జరుగుతుంది.

కర్నూలు, పత్తికొండ, ఆస్పారి, ఆళ్ళగడ్డ, నంద్యాల, కొత్తపల్లి, చెన్నకేశవపేట సమితులలో అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక అక్టోబరు 28 వ జరుగుతుంది. అలాగే ఆదోని సమితిలో అక్టోబరు 29 వ జరుగుతుంది. ఈ సమితులన్నీ నవంబరు 1 నుండి అధికారంలోకి వస్తాయి.

పశ్చిమగోదావరిజిల్లాలో

ఏలూరు, అక్టోబరు 16

పశ్చిమ గోదావరిజిల్లా బ్లాకుల పంచాయతీ సమితి ఎన్నికల కార్యక్రమాన్ని జిల్లా క

రేడియో

ఆదివారం, అక్టోబరు 18

విజయవాడ

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-40 భక్తిరంజని; 7-0 తె. వా; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 పాలపిల్లి - చిన్నపిల్లల కార్యక్రమము; మధ్యాహ్నము: 12-30 సాత్తూర్ ఎ జి సుబ్రహ్మణ్యం; 1-0 శిష్టు గారిపతి శాస్త్రి: వీణ; 1-30 పి. జయవంతి దేవి, 1-50 తె. వార్తలు; 2-0 ఆకాశవాణి కిశోరాంగ్; 3-0 హుందూస్థానీ సంగీతం; 3-15 శబ్దచిత్రం (మధుర కావుసుండిరిలే); సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా, 6-15 గ్రామస్థులకు - మూడు మాడులు (కాటికి) రచన: ఎమ్. వెంకటాచలపతి; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 ఉత్తమ కథలోపతి - శ్రోతలు ఉత్తరాలకు జవాబులు; 7-40 లలిత సంగీతం, 8-45 ఎస్. జి. కిట్టప్ప 9-0 ఆం. వా; 9-30 వీణావాద్యము: నిలయ విద్వాంసులు; 10-30 జనరాష్ట్రి

హైద్రాబాద్ - (ఎ)

ఉదయము: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40భక్తి రంజని (విజయవాడనుండి రిలే); 7-0 తె వా; 7-15 అనురవాణి; 7-30 వాద్యబృందము; 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం. వా; 8-15 హిం. వా, 8-30 పద్యమంజరి భాగ; మధ్యాహ్నము: 12-30 చిత్రజగత్; 1-0 రంగవల్లి; 1-30 ప్రాదేశిక సంగీత; 1.50 తె వా; 2-0 భక్తి సంగీత, 2-10 ఉ. వా; 2-20 బాల విహారం - చిన్నపిల్లల కార్యక్రమము; 3-0 హుందూస్థానీ (మద్రాసునుండి రిలే); సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 నగరవాణి; గణపతి (కీరియల్ నాటిక); 7-0 తె. వా, 7-15 కన్నడ శ్రోతలకు; 8-0 చిత్ర సీత; 9-0 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 లలిత సంగీతగోష్ఠి; 10-30 నమాజ్.

హైద్రాబాద్ - (బి)

ఉదయం: 6-30 సుప్రభాత్, 6-45 మౌలవీ పద్మనాభరావు; మధ్యాహ్నం: 12-30 (హైా. బి.); 2-10 జాత్రీయ సంగీత; 2-30 (హైా. బి); సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు - విజయవాడనగర, 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 మౌలవీ పద్మనాభరావు; 8-0 (హైా బి); 9-15 లలిత్ సంగీత; 9-30 (హైా. బి); 10-30 నమాజ్.

బంగారు ధరలు

విజయవాడ, అక్టోబరు 16

[మధ్యాహ్నం గం॥ 1 సమయం]

బంగారం ధరలు		
నెలవారి: పాత	124	0 0
కొత్త	122	12 0
వరహము	80	4 0
వెండి: 100 తులములకు	301	8 0
తులము	3	1 9
ధాన్యం ధరలు		
24 వెండిరు	రు 32	0 0
బంగారుకాలు	30	8 0
12 వెండిరు	29	0 0
అక్కడ్సు	28	0 0
తులము	28	0 0
విద్యుం ధరలు		
24 వెండిరు	రు. 74	0 0
బంగారుకాలు	71	0 0
12 వెండిరు	68	0 0
అక్కడ్సు	66/-	64 0 0
తులము	64	0 0
అవరాల ధరలు		
బియములు 24పౌరా	52/-54	0 0
కందులు	45/48	0 0
పల్లి పెసలు(మూంగాలి)	52	0 0
పచ్చ పెసలు 280 పౌ	54	0 0
పచ్చ పెసలు(పెద్దవి)	49/-50	0 0
పెసరలు (పేరశాలి)	45	0 0
పెసరలు (పంచాలి)	37	0 0
ధనియాలు 25పౌంకాలు	68/-70	0 0
పులగలు	39/45	0 0
ఆవనూనె	45	0 0
కుంచపార (పుయ్యాకు)	118	0 0
కొబ్బరి మూటకట్టా	41	8 0
నెల్లూరి మిరపకాయ	9	12 0
నెల్లం ,, 7-0-0	8	12 0
మిర్చి ,, 30-0-0	35	0 0
నీరుల్లి ,, 2-10-0	3	6 0
పంతకందు ,, 10-0-0	18	0 0
నువ్వులమూట ,,	36	0 0
వేరుశనగకమ్మ 177 పౌ		
జడ్యయ్యపేట	67	0 0
కోడాడ	68	0 0
మూట మలుగు	18	14 0
కోడ 160 పౌనులు	35	0 0
కొబ్బరికాయలు 1000పౌకు	254/-225	
పంచలు 100కు	101	0 0
జీడి పొర్వర్డ	24	12 0
తవుడు 2 కట్టు	11	0 0
,, 3 ,,	12	8 0

కొలంబోకట్టడ ఒక గుట్టక్రింద కొంత మంది మన్ను, త్రవ్వుతుండగా, గడ్డ విరిగి, 4 గురు చనిపోయారు.

పంచాయతీ ఎన్నికలు

చీపురుపల్లి, అక్టోబరు 15

శ్రీకాకుళం జిల్లా, చీపురుపల్లి తాలూకా, తోండ్రంగి పంచాయతీకి శ్రీయుతులు ఆ పిళ్ళ అప్పలస్వామి నాయుడు, పిళ్ళ నారాయణస్వామి నాయుడు, గొంటి అప్పలస్వామి, రెల్లి కాత, అంగ సురనాయుడు, జలమూడుల పెరుమాళ్ళు, దేవారి మూరాయగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దేవాడ

చీపురుపల్లితాలూకా దేవాడ పంచాయతీకి శ్రీయుతులు కరణం రామునాయుడు, బొగ్రా రామమూర్తి, చందక మహాలక్ష్మి, కరణం అప్పారావు, మహాంతి పైడిపల్లి, మూమిడి చిన అప్పయ్యగార్లు ఎన్నికయ్యారు.

కత్తులకవిటి

శ్రీకాకుళంజిల్లా కత్తులకవిటి పంచాయతీకి ఈ దిగువ అభ్యర్థులు ఎన్నికైనారు:

శ్రీయుతులు రవుతు చంద్రశేఖరరావు, గెడెల స్వామి నాయుడు, కాంద్రోతు అప్పలనాయుడు, కొత్తకలుప పరుకూరాము నాయుడు, ధనకొండ వెంకటనాయుడు, నిమ్మక కృష్ణమూర్తి దొర, విడ్డీక మూర్యనారాయణ.

చిలకాం

పార్వతీపురం తాలూకా చిలకాం పంచాయతీకి ఈ క్రింది వారు సభ్యులుగా ఎన్నికైనారు:

శ్రీయుతులు ఏనిరెడ్డి అప్పలనాయుడు (కాం.ఐ.), కట్టు రామినాయుడు (కా), కట్టు అప్పలస్వామి నాయుడు(స్వ), పళ్ళల అప్పలస్వామి నాయుడు (కా.పా.ఐ), ఏనిరెడ్డి సత్యం నాయుడు (స్వ.), కంచరాపు మూర్తమ్మ (స్వ), తేగిడి మల్లయ్య (కా. కా. ఐ).

కన్నపుదొర వలస

పార్వతీపురం తాలూకా కన్నపుదొర వలస పంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు:

శ్రీయుతులు బంటు కవిటి నాయుడు, మరజాన శిన్నాయుడు, పోలిరెడ్డి రామినాయుడు, పూడి లక్ష్మయ్య, రామి శివన్నాయుడు, కాకాడ జోగయ్య, జాగాన రామినాయుడు. పీరంతరూ కమ్యూనిస్టు పార్టీ మాజీ భూతిపరులు.

తంగెళ్ళమూడి

ఏలూరుతాలూకా తంగెళ్ళమూడి పంచాయతీకి ఈ దిగువ కమ్యూనిస్టు సభ్యులు ఎన్నికైనారు.

శ్రీయుతులు కోలా యోసేబు, కందుల కొండయ్య, సుంకి ఇసాయేలు, చిలక కోటయ్య, పెంట్రపాటి వెంకన్న, పేరశోను యోహాను.

ముక్తినూతలపాడు

గుంటూరుజిల్లా ముక్తినూతలపాడు పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ మూదవ గుంట వెంకయ్య, స్త్రీ సభ్యురాలుగా శ్రీమతి బోడపాటి వెంకటసుబ్బమ్మగార్లు ఎన్నికైనారు. మాజీ అధ్యక్షుడు, మునూసా వెంకటప్పయ్యమాల పంచాయతీ ఆఫీసు శాఖం, మినిట్సు పుస్తకం అబద్ధాలేనని ఎన్నికలు జరిపించడానికి పట్టిన ఆఫీసరు పంచాయతీబోర్డు ఆఫీసుపంచుకోలో అన్నీ జరిపివేశాడు.

పోతార్లంక

పిని కాలాలాకు వెంకిన పోతార్లంక (ఇటీవలనే కేవలక్లె తాలూకాకు మార్చబడింది) పంచాయతీకి క్రింద వారు ఎన్నికైనారు.

శ్రీయుతులు కొల్లి వెంకటకృష్ణయ్య (కా. ఫా. బ.), దంతాల వెంకటేశ్వర్లు (క), సూర్య దేవర సుబ్బారావు (తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు), జాగోలు అర్జునరావు (క), కొల్లి లక్ష్మీనారాయణ (కాం), జాసుమిల్లి సుబ్బారావు (క), దేవుల పల్లి వెంకట్రామయ్య (కా. ఫా. బ.), మమ్మనేని వీరరాఘవులు (క).

చేవూరు

కైకలూరు తాలూకా చేవూరు పంచాయతీకి తుమిగుపడగా ఎన్నికోబడ్డారు. శ్రీయుతులు పాతూరి నారాయణ, పోలరపల్లి కృష్ణారావు, గడ్డారామయ్య, కల్లధరేని మాధవరావు, తంటేపూడి సామియేలు, గుండేరావు, బొడ్డు త్రినాథం (రిజర్వు) రంగిశెట్టి అప్పయ్య.

జక్కేపల్లి గూడూరు

నెల్లూరుజిల్లా కావలి తాలూకా జక్కేపల్లి గూడూరు పంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు.

శ్రీయుతులు ఛట్టా అనోకయ్య, చేము లూరు రామయ్య (తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు), కొమ్ము రామునులనాయుడు, బుర్రా వెంకయ్య, పాదమాల పుల్లయ్య.

వెల్లటూరు

నెల్లటూరు పంచాయతీకి శ్రీయుతులు కె పాండురెడ్డి, టి. నాగమల్లారెడ్డి, పి. బసుపురెడ్డి, వి. పెద్దిరెడ్డి, వి కాలప్ప, వి. నాగయ్య, ఎ. వెంకన్న గార్లు ఎన్నికయ్యారు.

'పంచాయతీలకు తాఖీదులు ప్రాంతీయభాషలోనే పంపాలి'

బోధ్ తాలూకా గ్రామ పంచాయతీ అధ్యక్షుల సమావేశ తీర్మానం

బోధ్, అక్టోబరు 12

ప్రభుత్వం పంచాయతీలకు కాళీలు ఇంగ్లీషులో పంపడంవల్ల కాలా ఇబ్బందులకు గురికావలసి వస్తున్నదని అందువల్ల ప్రాంతీయ భాషలోనే కాళీలు పంపాలని బోధన్ తాలూకా అదిలాబాద్ జిల్లా బోధ్ తాలూకా గ్రామపంచాయతీ అధ్యక్షులు సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం మన్నూరు గ్రామంలో తేదీలు 6, 7 తేదీలలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగింది. సమావేశంలో 25 గురు అధ్యక్షులు పాల్గొన్నారు. మన్నూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ వెంకట్రావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ మండల సమితి కార్యదర్శి శ్రీ గుండేరావుగారు నేటి రాజకీయ పరిస్థితులను, పంచాయతీల ప్రాముఖ్యతను, కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని గురించి వివరంగా చెప్పారు. తర్వాత జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పి. రాజారెడ్డిగారు జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రణాళికను వివరించారు. బోధన్ మునిసిపల్ అధ్యక్షులు శ్రీ చరణదాసుగారు పంచాయతీల చట్టాన్ని వివరించారు.

తర్వాత పంచాయతీల అధ్యక్షులు రాసు ఇంతవరకు చేసిన కార్యకలాపాలను గురించి రిపోర్టు యిచ్చారు. పార్టీ పూనభూతి పరులంగా ఉన్న అధ్యక్షులు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నామని ప్రకటించారు. గ్రామ పంచాయితీలను సమర్థవంతగా పనిచేయడానికి, తమకు కలవలిచ్చేందుకు క్రింది వారితో సబ్కమిటీని యెన్నుకున్నారు.

శ్రీయుతులు ఏ. రాపురెడ్డి (కస్వీకర్), లక్ష్మణరావుకార్య, చరణదాస్, గంగమల్లేశ్వర్, నారాయణరావుగార్లు.

తర్వాత క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఆదిలాబాదు జిల్లాలోని ప్రతి తాలూకాలో జాతీయ నిర్భరణకేంద్రాలను ప్రభుత్వం ఏర్పరచింది. వాని బోర్డు పెనుకబడిన ప్రాంత సైనికులకి యింతవరకు ఏర్పరచకపోవడానికి నిరసన తెలుపుతూ వెంటనే ఏర్పరచాలని కోరుతున్నాము.

పంచాయతీ కమిటీలు యేర్పడి దాదాపు 4 మాసాలైనప్పటికీ నేటివరకు గావుకాస్, చరాయి భూములు, ఫలవృక్షాల వివరాలు - పంచాయతీలకు యివ్వలేదు. తక్షణమే వాటి వివరాలు యివ్వాలి.

నూతనంగా ఏర్పడిన పంచాయతీలకు రిజిస్టర్లు, ఫారాలు తగినరావడగల పత్రములు తెప్పించడానికై ప్రభుత్వం ప్రతి పంచాయితీకి రు 100 లు యిస్తామని నేటివరకు యివ్వకపోవడం వల్ల పంచాయతీల పనులు జరగడంలేదు కావున రు 100లు వెంటనే యివ్వాలి.

గ్రామ పంచాయతీల చట్టం 1956, సెక్షన్ 68 ప్రకారం ఒక సంవత్సరం కొరకు వేలం చేసే అధికారం గ్రామ పంచాయతీలకు గలదు. కాని ప్రభుత్వం గావుకాస్ భూములు, ఫలవృక్షాల వేలంచేసే అధికారం తహసీల్దార్లకు ఇస్తూ సర్క్యులరు పంపింది. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలి.

నూతనంగా స్థాపించబడిన పంచాయతీలకు ఆదాయంవచ్చే వనరులేవు అందువల్ల ప్రభుత్వం రెవిన్యూ, ఫారెస్ట్ ఆఫీసరీ ఆదాయాలనుండి నూటికి యాభైవంతులు, లోకల్ సెస్సు పూర్తిగా ఇవ్వాలి.

బోధ్ తాలూకాలో పీడప్రజలు పట్టాభార్గవుండి ఇళ్ళస్థలాలు ఖరీదు చేసికొని గృహాలు నిర్మించుకున్నారు అట్టి భూములకు గావుకాస్లుగా మార్చడానికి బదులు పెట్టాలు విధించడం విచారకరం. వెంటనే పాటిని గావుకాస్లుగా మార్చాలి.

